ప్రజాశక్తి

శనివారం 20 ఏప్రిల్ 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

అధికార.. అర్థ బలం.. మధ్యలో

అతి సామాన్యుడు

- ప్రజా పోరాటే ఆయన బలం
- 'ఖలీల్' అధికార దర్పం
- 'నారాయణ'ది డబ్బు డాబా

టిడిపి అభ్యర్థి పి.నారాయణ

వైసిపి అభ్యర్థి ఎం.డి.ఖలీల్

ఒకరు అధికార పార్టీ అండదండలు చూసుకొని దర్పం ప్రదర్శిస్తున్నారు..మరొకరు తన వద్ద ఉన్న డబ్బు డాబు చూసుకొని అత్యధిక మెజార్టీ తనదేనని గొప్పలు చెప్పుకుం టున్నారు..ఇద్దరి బడా నేతల మధ్యలో ప్రజల కోసం తాను 40 ఏళ్లు నిర్వహించిన పోరాటాలు..త్యాగాలు. అజ్ఞాత జీవితం.. జైలు జీవితం.. నిరాడంబరంగా అతి సామాన్య జీవితం గడు పుతున్న అతి సామాన్యుడు ఓవైపు.. నెల్లూరు నగర రాజకీయ పరిస్థితులు ఆసక్తి రేపుతున్నాయి..జనం తమ కోసం పనిచేసే వ్యక్తులను ఎన్నుకుంటారా..? అధికారం కోసం అప్పు డప్పుడు వచ్చే వ్యక్తులకు పట్టం కడతారా? అధికారం చేతిలో ఉంటే ఏదైనా సాధ్యమేనని వక్తికి జై కొడతారా చూడాలి..

ఇండియా బ్లాక్ సిపిఎం అభ్యర్థి మూలం రమేష్

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

రాజకీయాలకే అర్థాలు మారిపోతున్నాయి., సింహపురికి రాజకీయ చరిత్ర ఉంది. ఎందరో వ్యక్తులు తమ జీవితాలను ప్రజల కోసం అంకితం చేశారు. కొందరు ఆస్తులు పోగొట్టుకున్నారు. జీవితమంతా ప్రజలకు అంకితం చేశారు. అప్పట్లో ప్రజల కోసం పనిచేసే వ్యక్తలు చట్టసభలకు వెళ్లేవారు. రాను రాను రాజకీయాల్లో డబ్బు ప్రభావం పెరిగిపోయింది. నెల్లూరు జిల్లా వ్యాపితంగా వైసిపి, టిడిపి తరపున పోటీచేస్తున్న అభ్యర్థులు బడా కాంట్రాక్టర్లు, వ్యాపారులు, రియల్ ఏస్టేట్ వ్యక్తులు వందల, వేల కోట్ల డబ్బులు వెంటపెట్టుకొని ఎన్నికలకు సిదమవుతున్నారు. నెల్లూరు నగరంలో ఈ ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. ఇండియా బ్లాక్ తరపున సిపిఎం అభ్యర్థిగా మూలం రమేష్, టిడిపి అభ్యర్థిగా పి.నారాయణ, వైసిపి అభ్యర్థిగా ఖలీల్ అహ్మద్ పోటీచేస్తున్నారు. జిల్లా ప్రజలందరి దృష్టి ఈ నియోజవర్గం వైపై ఉంది. అభ్యర్థులను ఓటర్లు బేరీజు వేసుకుంటున్నారు. సిపిఎం అభ్యర్థి గా పోటీచేస్తున్న మూలం రమేష్ గురించి ప్రజలు ఆరా తీస్తున్నారు. రమేష్ నగరంలోని వెంకటేశ్వపురంలో అతి సామాన్య కుటుంబంలో జన్మించారు. 1983 నుంచి ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్నారు.ఎస్ఎఫ్ఐ నాయకుడిగా, యువజన, కార్మిక, సిపిఎం పార్టీల్లో పని చేస్తున్నారు. సుమారు 40 సంవత్సరాల నుంచి తాను నమ్మిన సిద్ధాంతం కోసం సాగుతున్నారు. సారా వ్యతిరేక ఉద్యమం, అక్షరాస్యత, విద్యుత్ .

▶ 2లో

ముమ్మరంగా తనిఖీలు చేయండి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు

2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులు, ఇతర ప్రధాన మార్గాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను ముమ్మరంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాల యంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాత్రివేళల్లోనూ తనిఖీలను ముమ్మరంగా చేపట్టి అక్రమంగా రవాణా అవుతున్న వాటిని సీజ్ చేయాలని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వివిధ వస్తువుల పంపిణీపై దృష్టిపెట్టాలన్నారు. గూడ్స్ వెహికల్స్, కంటైనర్లను, లారీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఈనెల 18న నామినేషన్లు ప్రారంభమైనప్పటి నుంచి ఖర్చులన్నీ అభ్యర్థుల ఖాతాలో నమోదు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లపై

▶ 2లో

నేరాల నియంత్రణకు గస్తీ నిర్వహణ

మాట్లాడుతున్న ఎస్‌పి ఆరీఫ్

ప్రజాశక్తి-నెల్లూరు

నేరాల నియంత్రణే లక్ష్యంగా నగరంలో రాత్రి సమయాల్లో పోలీసు గస్తీ ముమ్మరం చేస్తున్నట్లు ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేరాల నిర్మూలనే ధ్యేయంగా, ప్రజా రక్షణ, భద్రత భావాన్ని ప్రజల్లో పెం పోదించేందుకు ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. నగరాన్ని సెక్టార్లు గా విభజించి, ప్రతి సెక్టార్‌లో ఒక సిఐ స్థాయి అధికారిని నియమించామన్నారు. పట్టణంలో రాత్రంతా ముగ్గురు సిఐలతో గస్తీ నిర్వహిస్తూ, నిరంతరం గస్తీ నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. రాత్రి వేళలో జరిగే గ్రేవ్ కేసులపై ఉక్కుపాదం మోపుతూ, నేరాల కట్టడి, దొంగతనాలు నివారణ, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టుట, అల్లర్లు ,గొడవలు జరగకుండా అడ్డుకట్ట వేయుటే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.

▶ 2లో

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

▶ 8లో

నేడు చంద్రబాబు రాక

▶ 8లో

రెండో రోజు నామినేషన్లు..!

- ఇండియా బ్లాక్ కాంగ్రెస్ అభ్యర్థి కె. రాజు దాఖలు
- 8 మంది, 1సెట్టు
- నలుగురుతో వెళ్లి నామినేషన్ వేసిన 'కోటంరెడ్డి'
- కాంగ్రెస్ అభ్యర్థి భారీ ర్యాలీ

నామినేషన్ రెండో రోజు కోలాహలం కనిపించింది. ఎండలను సైతం లెక్క చేయకుండా భారీ ర్యాలీగా వెళ్లి ఇండియా ఫోరమ్ కాంగ్రెస్ అభ్యర్థి కె. రాజు నెల్లూరు పార్లమెంట్ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. నెల్లూరు రూరల్ టిడిపి అభ్యర్థిగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎలాంటి ఆర్భాటం లేకుండా కేవలం నలుగురిని తీసుకెళ్లి నామినేషన్ వేశారు. కావలిలో టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి దాఖలు చేశారు. శుక్రవారం ఒక్క రోజు పార్లమెంట్ ఒక్కరు., అసెంబ్లీకి ఏడుగురు నామినేషన్ దాఖలు చేయగా, 17 సెట్లు సమర్పించారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నామినేషన్ కోలాహలంగా కొనసాగుతోంది. రెండో రోజు శుక్రవారం జిల్లా వ్యాపితంగా ఎనిమిది మంది 17 సెట్లు దాఖలు చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికి ఉత్సాహంగా నామినేషన్ వేశారు. పార్లమెంట్‌కు కాంగ్రెస్ అభ్యర్థి కె. రాజు మూడు సెట్లు దాఖలు చేశారు. 35 సంవత్సరాల క్రితం తాను కలెక్టర్‌గా పనిచేసే అనేక మంది అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించిన ఆయన ఒక పార్టీ అభ్యర్థిగా వెళ్లి నామినేషన్ వేయడం అందరినీ ఆకర్షించింది. డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి వెంటరాగ కలెక్టరేట్‌లో ఎన్నికల అధికారి హరినారాయణన్‌కు పత్రాలు అందజేశారు. కొద్ది సేపు తాను కూర్చొని పనిచేసేన ఆ కలెక్టర్ సీటును చూస్తు ఉండిపోయారు. నెల్లూరు రూరల్ టిడిపి అభ్యర్థిగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. కేవలం నలుగురు వ్యక్తులను వెంటపెట్టుకొని చిల్డ్రన్‌పార్క్ వద్ద

▶ 2లో

కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న కె. రాజు

కావలి టిడిపి అభ్యర్థిగా కావ్య కృష్ణారెడ్డి నామినేషన్ వేస్తున్న దృశ్యం

నెల్లూరు రూరల్ టిడిపి అభ్యర్థిగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నామినేషన్ వేస్తున్న దృశ్యం

'బుర్రా' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని చుండి, అయ్యవారిపల్లి కాకర్ల వారి పాలెం అమ్మపాలెం గ్రామాలలో శుక్రవారం కందుకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాకర్ల వారి పాలెం గ్రామంలో మధుసూదన్ యాదవ్‌ను వారి ఆడపడచు అనిత హరికష్ణ వాళ్ల నివాసం దగ్గర ఘనంగా ఆహ్వానించారు అనంతరం సుండి ఎంపిటిసి సౌడబోయిన యానాది, సర్పంచ్ లు ఇరపని సతీష్ సన్నిబోయిన ఓబుల కొండయ్య ఆధ్వర్యంలో ముందుగా బుర్రా మధుసూదన్ యాదవ్ సత్కరించారు.మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీర స్వామి, కేసిఎస్ కన్వీనర్ ఆనుమోల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ లు చింతలపూడి రబీంద్ర, సౌడబోయిన యానాది సర్పంచు ఇరుపని సతీష్, డేగా వెంకటేశ్వర్లు, చెన్నెబోయిన ఓబులు కొండయ్య ఉన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : .టిడిసి కూటమి ఎంఎల్‌శ్రీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య పట్టణంలోని 18వ వార్డు శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం ప్రాంతంలో శుక్రవారం ప్రచారం చేపట్టారు. ఎంఎల్‌ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆమె ప్రచారం చేశారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు వడ్లమూడి చెంచునారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసులు, పట్టణ కోశాధికారి కొత్తూరి సుధాకర్ రావు, ఆర్యవైశ్య నాయకులు కొత్త సుబ్బారావు, కోట కిషోర్, ముచ్చెల్లి ఉమామహేశ్వరరావు, వేమూరి సుధాకర్, పబ్బిశెట్టి వరదరాజా ఉన్నారు.

ముమ్మరంగా తనిఖీలు చేయండి..!

మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నోడల్ అధికారులు అందరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. ట్రైనీ కలెక్టర్ సంజన సింహ, డిఆర్‌ఒ లవన్న, నోడల్ అధికారులు బాపిరెడ్డి, పద్మావతి, కన్నమ నాయుడు తదితరులు ఉన్నారు.

నేరాల నియంత్రణకు గస్తీ నిర్వహణ

మొదటి పేజీ తరువాయి

నేరాలు జరగకుండా, సమర్థవంతమైన రాత్రి బీట్లు ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచూ బీట్స్ తనిఖీ చేసేలా ప్రణాళిక రచించామన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరచరిత్ర గల రౌడీ, సస్పెక్ట్, అనుమానితుల నడవడికపై నిఘా పెంచాలని , అటువంటి వ్యక్తులకు సంబంధించిన పూర్తి వివరాలు బీట్ బుక్ లలో నమోదు చేయాలన్నారు.

రెండో రోజు నామినేషన్లు దాఖలు

మొదటి పేజీ తరువాయి

సాయిబాబా దేవాలయం, రాజరాజేశ్వరి దేవాలయం, బారాషాహీద్ దర్గా, సాల్వేషన్ ఆర్మీ చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అక్కడ నుంచి ఆర్‌డిఒ కార్యాలయం చేరుకొని నామినేషన్ వేశారు. జనం ఎవరూ వెంట రాకుండా నామినేషన్ వేయడం ఆకర్షించింది. టిడిపి కావలి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి నామినేషన్‌కు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఆయన ఆర్‌ఒ శ్రీను నాయక్‌కు మూడు సెట్లు అందజేశారు. డమ్మీ అభ్యర్థిగా దగ్గుమాటి సంహిత రెండు సెట్లు వేశారు. కందుకూరు నియోజకవర్గంలో రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి ఇ. బాలకుమార్, నాలుగు సెట్లు, కావలిలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి ఎల్లో సాల్మాన్ రెండు సెట్లు, ఆత్మకూరు నుంచి యోగ తులసీ పార్టీ అభ్యర్థి నెల్లూరు కృష్ణారెడ్డి, నెల్లూరు రూరల్ నుంచి సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి సయ్యద్ ఫజీలా నామినేషన్లు దాఖలు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు ప్రశాంత వాతావరణం నామినేషన్లు సాగాయి.

అధికారం.. అర్ధబలం.. మధ్యలో

అతి సామాన్యుడు

మొదటి పేజీ తరువాయి

ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు తగ్గించాలని, తాగునీరు, డ్రెయినేజీ సమస్యలు పరిష్కరించాలని పోరాటాలు నడిపారు. విద్యార్థులు, మహిళలు, కార్మికులు, కర్షకులు ఎవరికి ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ మూలం రమేష్ పనిచేస్తున్నారు. రోజు కోపార్టీ మారే ఈ రోజుల్లో సిపిఎంలో 40 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. ప్రజా ఉద్యమాల్లో భాగంగా ఐదేళ్ల జైలు జీవితం గడిపారు. ప్రస్తుతం ఆయన సిపిఎం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు. అతి సాధారణ జీవితం గడుపుతూ , ప్రజల మనిషిగా పేరు తెచ్చుకుంటున్నారు. ఇండియా బ్లాక్ తరుపున సిపిఎం నెల్లూరు నగర అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. టిడిపి అభ్యర్థిగా పి.నారాయణ పోటీ చేస్తున్నారు. విద్యా వ్యాపారాన్ని దేశమంతా విస్తరించి, 10 రాష్ట్రాల్లో విద్యా సంస్థలు స్థాపించి వేల కోట్లకు అధిపతిగా మారారు. 2014లో టిడిపి అధికారంలో రాగానే ఎంఎల్‌సి ఇచ్చి మున్సిపల్ శాఖ మంత్రిగా చంద్రబాబు నాయుడు అవకాశం కల్పించారు. 2019లో నెల్లూరు నగరం నుంచి పోటీచేయాలని వందల కోట్లతో అభివృద్ధి చేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన తరువాత ప్రజలకు కనిపించలేదు. కనీసం టిడిపి నేతలు, కార్యకర్తలకు అందుబాటులో లేకుండా పోయారు. ఆయనను కలుసుకోవాలంటే పెద్ద పెద్ద నేతలకే సాధ్యం కాలేదు. ఇప్పుడు మళ్లీ ప్రతి ఇంటికీ తిరుగుతున్నారు.తన వద్ద ఉన్న వేల కోట్ల రూపాయలతో గెలుస్తామని ఆశపడుతున్నారు. కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. వైసిపి తరపున పోటీచేస్తున్న ఖలీల్ అహ్మద్ సామాన్యుడే కావచ్చు. ఆయన వెనుక అధికారపార్టీ ఉంది. బడా నేతలున్నారు. వైసిపిలో కీలకమైన నేత విజయసాయిరెడ్డి ఎంపిగా పోటీ చేస్తుండడంతో ఆయన గెలుపును భుజాలపైకి ఎత్తుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ అండదండలతో కొంత అధికార దర్పాన్ని ప్రదర్శిస్తున్నారు. నారాయణకు తామేమీ తీసిపోలేదని వైసిపి నేతలు డబ్బులను నీళ్లగా ఖర్చు చేస్తున్నారు. ఒకరు అధికారపార్టీ అండదండలు చూసుకొని, మరొకరు తన వద్ద ఉన్న వేల కోట్ల డబ్బు చూసుకొని పనిచేస్తుండగా, తాను నమ్మిన సిద్ధాంతం కోసం 40 సంవత్సరాల ప్రజల తో కలిసి ఉన్న అతి సాధారణ వ్యక్తి మూలం రమేష్ ప్రజల ముందుకు వెళుతున్నారు. నగర ప్రజలు ఎటు వైపు చూస్తారో చూడాలి.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని వైసిపి కార్యాలయంలో జరిగిన చేరికల్లో ఉలవపాడు మండలం మన్నేటికోట శంకర్ ఎస్టి నగర్ కాలనీ ప్రజలు తెలుగుదేశం పార్టీ వీడి వైసిపిలో చేరారు. బుర్రా ప్రభాకర్, అమ్మనబ్రోలు శ్రీనివాసు, పందిళ్ళ ప్రసాదు, గొత్తుల సుధాకర్, అమ్మనబోలు రాఖీ, గొత్తులమాధవరాజు, అమ్మనబ్రోలు వంశీ, పందిళ్ళ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ . ఎస్సీ ఎస్టీ ప్రజల జీవితాలు బాగుపడాలని, భవిష్యత్ తరాలు ఆర్ధికంగా ఆత్మగౌరవంతో బతకాలి అనే సంకల్పంతో సిఎం జగన్మోహన్‌రెడ్డి పనిచేశారన్నారు. పార్టీలో చేరినవారిలో కత్తి మస్తానమ్మ కొమరగిరి ఉదయ్ కొత్తపల్లి మంజుల కత్తి సంజీవమ్మ,ఏకశిరి మురళి, సుబ్రహ్మణ్యం, పొట్లూరి కుమారి, తిరువీధుల అంకమ్మ పొట్లూరి మంగమ్మ, పామూరి చెంచులక్ష్మి, కత్తి కోటేశ్వరమ్మ, కత్తి చిన్న సుబ్బులు,

వైసిపిలో చేరినవారితో 'బుర్రా'

చౌటూరి సుబ్బమ్మ, మానికల రాములమ్మ,మానికల మంగమ్మ, మానికలయశోద, మాణికల లచ్చమ్మ, కత్తి భవాని మానికల యశోద ఉన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్ఆర్‌సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఎపిఎస్‌ఈబి ఎస్‌సి,ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యుత్తు శాఖ జిల్లా అధికారి ఎస్ఈ వి.విజయన్, మురళీ, పి.ప్రసన్నకుమార్, పి.బెనర్జీ ఎస్‌కె అల్తాఫ్,శ్రీధర్, కె.వి.శేషారెడ్డి రాష్ట్ర జేఏసి నాయకులు పాల్గొన్నారు.

బాలికలకు అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :వెంకటేశ్వరపురం ప్రాంతంలోని బాలికల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ)లో శుక్రవారం వేలిడిక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన బాలికలు మాట్లాడుతూ 30 రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఉత్తమంగా శిక్షణ ఇచ్చి చైతన్య పరిచారన్నారు. ఈ కార్యక్రమం మస్తాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారన్నారు.

వినతులు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని పోలీస్ సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా భావించి "పోలీస్ వెల్ఫేర్ డే" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్‌పి కె.ఆరిఫ్ హఫీజ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్‌పి పాల్గొని సిబ్బంది నుంచి అర్జీలను స్వయంగా స్వీకరించారు. సమగ్రంగా విని, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. డిపిఒ పరిపాలన విభాగ అధికారులకు ఆయా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు తగు సూచనలు, సలహాలు అందజేస్తూ ఆదేశాలిచ్చారు.

'ఇంటూరి'కి ఘనస్వాగతం

ప్రజాశక్తి-కందుకూరు : గుడ్లూరు మండలం పొట్లూరు గ్రామంలో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం కోసం అడుగుపెట్టిన... కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఘనస్వాగతం లభించింది. తెట్టురోడ్డు నుంచి పొట్లూరు గ్రామం వరకు ర్యాలీగా తీసుకువెళ్లారు. మూడు చోట్ల ఆలయాల్లో ఆయన చేత ప్రత్యేక పూజలు చేయించారు. తర్వాత గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ నాగేశ్వరరావు ఓట్లు అభ్యర్ధించారు. 50కి పైగా కుటుంబాలు నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరాయి. . దక్షిరాజు గంగరాజు, రాము, నారంరాజు, కంపరాజు భాస్కర్ రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్షత్రియులు పార్టీలోకి చేరారు. బీసీ కాలనీకి చెందిన మరికొందరు పసుపు కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాక్షస పాలన నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి సమయం వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పొతర్లపల్లి శ్రీనివాసరాజు ప్రధాన కార్యదర్శి షేక్ రహంతుల్లా, బిజెపి మండల పార్టీ

అధ్యక్షుడు ఇన్నమూరి సుధాకర్, స్థానిక నాయకులు దక్షిరాజు నారంరాజు, మేడిదరాజు శ్రీనివాసరాజు, పూసపాటి సత్యనారాయణవర్మ ఉమ్మడిపోలు గోపి, చౌటూరి సుబ్బారావు, చేవూరి సుబ్బారావు, పొట్లూరి మస్తాన్, బాల సురేష్, చలంచర్ల నరసింహం, మండల నాయకులు ఉమ్మడిపోలు కోటేశ్వరరావు, సుబ్బారావు ఉన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

కందుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోపాల్ నగర్ కు చెందిన దామచర్ల నర్సింగరావు (పండు) వైసిపి పార్టీకి రాజీనామా చేసి కందుకూరు నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.నాగేశ్వరరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, నాయకులు గల్లా రాధాకృష్ణ కాకుమాని మాల్యాద్రి ఉన్నారు.

ఇంటూరి రాజేష్‌కు జై కొట్టిన దివి శివరాం..

'నా మద్దతు నాగేశ్వరరావుకు లేదు.. ప్రకటించిన మాజీ ఎంఎల్ఎ

మాట్లాడుతున్న దివి శివరాం దంపతులు

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు తమ మద్దతు ఉపసంహరించుకుంటున్నామని మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం తెలిపారు. శుక్రవారం సాయంత్రం దివి శివరాం తన సతీమణితో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో శివరాం మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఇంటూరు నాగేశ్వరరావును మార్చి మరో వ్యక్తిని అభ్యర్థిగా పెట్టాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని తాను కోరినట్లు చెప్పారు. రాష్ట్రంలో కొన్ని సీట్లు మార్పే అవకాశం ఉందని దానిలో కందుకూరు ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థిని మార్చకపోతే ఇంటూరి రాజేష్ ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారని, తాను రాజేష్‌కే మద్దతు తెలుపుతానని ఆయన తెలిపారు. ఇంటూరి నాగేశ్వరరావు టిడిపి కార్యకర్తలను కలుపుకొని పోవడంలో విఫలమయ్యారన్నారు. వైసిపి వాళ్లతో సంబంధాలు పెట్టుకుని నడుపుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్నా దివి కుటుంబాన్ని అవమానిస్తున్నట్లు శివరాం చెప్పారు. తమ కుటుంబానికి కందుకూరు తో పాటు రాష్ట్రంలో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయన్నారు. అలాంటి కుటుంబాన్ని ఇంటూరి నాగేశ్వరరావు అవమానిస్తూ మాట్లాడుతున్నారని శివరామ్ చెప్పారు. అందుకే తాము నాగేశ్వరరావుకు మద్దతు ఇవ్వడం లేదన్నారు. నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు రాజేష్ కు తాము మద్దతు ఇస్తామని చెప్పాడు. గతంలో ఇంటూరి రాజేష్ వర్గం 'మిమ్మలను అవమానిస్తూ మాట్లాడిన విషయాన్ని విలేకరులు శివరాంను ప్రశ్నించగా వారు తనకు క్షమాపణ చెప్పారని తెలిపారు. క్షమాపణ చెప్పిన విషయం విలేకర్లకు చెప్పి ఉంటే వార్త రాసి అందరికీ తెలియజేసే వాళ్ళం కదా అంటే సమాధానం దాటవేశారు.టిడిపి కేటాయించిన ఇంటూరి నాగేశ్వరరావుకు కాకుండా మరో వ్యక్తికి మీరు మద్దతు ఇవ్వటం అంటే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు కాదా అని అడగగా భవిష్యత్తు నిర్ణయిస్తుందన్నారు. తాము తెలుగుదేశం పార్టీ వాళ్ళమే కానీ వైసీపీకి మాత్రం పోమని స్పష్టం చేశారు. టిడిపికి మద్దతు ఇవ్వకపోవడం బాధాకరమైన విషయం అయినా కొన్ని కారణాలవల్ల ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నారు. శివరాం సతీమణి దివి సౌభాగ్య శివరాం సోదరుడు దివి రమేష్ పాల్గొన్నారు.

శివరాం ఇంటివద్ద హైడ్రామా

మాజీ ఎంఎల్ఎ దివి శివరాం ఇంటి వద్ద శుక్రవారం హై డ్రామా నెలకొంది. శుక్రవారం మధ్యాహ్నం 4:30 గంటలకు విలేకరుల సమావేశం ఉందని శివరాం విలేకరుల సమావేశంలో మాట్లాడుతారని సమాచారం ఇచ్చారు.విలేకరులు శివరాం ఇంటికి చేరుకున్నారు. అదే సమయంలో ఇంటూరి రాజేష్ వర్గీయులు అక్కడికి చేరుకున్నారు. వెంటనే నాగేశ్వరావు వర్గం అక్కడికి చేరుకొని శివరాం తో భేటీ అయ్యారు. టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతు ఇవ్వాలని విలేకరుల సమావేశం పెట్టవద్దని ఆయన వర్గీయులు కోరారు. ఈ సందర్భంగా శివరాం ఆయన సతీమణి దివి సౌభాగ్య నాగేశ్వరరావు వర్గీయులను అనేక ప్రశ్నలు అడిగారు. నాగేశ్వరావు అనే వ్యక్తిని రంగంలోకి తీసుకువచ్చింది మీరే ఇప్పుడు ఎందుకు వద్దంటున్నారు అని శివరామను ప్రశ్నించారు. నాగేశ్వరరావు వర్గీయులు శివరాం మధ్య దాదాపు గంటకు పైగా వాడి వేడి చర్చలు సాగాయి. అనంతరం నాగేశ్వరావు వర్గీయులు వెళ్లిపోగానే విలేకర్ల ఏర్పాటు చేసి తాను నాగేశ్వరరావుకు మద్దతు ఇవ్వడం లేదు. రాజేష్ కి మద్దతిస్తున్నామని చెప్పారు. ఇంటూరి రాజేష్ వర్గీయులు పాల్గొనడం విశేషం. రాజేష్, ఇంటూరి నాగేశ్వరరావు వర్గాలు శివరామ ఇంటి వద్దకు చేరగానే అక్కడ రకరకాల చర్చలు వినిపించాయి. చివరకు రాజేష్ కే తన మద్దతుని చెప్పడంతో ఇప్పటివరకు నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది.

సర్వేపల్లిలో రెండోవ రోజు నామినేషన్లు నిల్

ప్రజాశక్తి-వెంకటాచలం

సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి రెండో రోజైన శుక్రవారం ఎవరూ నామినేషన్లు దాఖలు చేయలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిన్న ఓబులేసు తెలిపారు. వెంకటాచలంలోని ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో ఆర్.ఒ కార్యాలయం ఏర్పాటు చేసి ఉండగా తొలి రెండు రోజులు నామినేషన్లు ఎవరూ వేయలేదని తెలిపారు.

హోమ్ ఓటింగ్ దరఖాస్తు అందజేత

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలో హోమ్ ఓటింగ్ దరఖాస్తులను సెక్టార్ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా సోమశిల గ్రామంలో శుక్రవారం సెక్టార్ అధికారి పి శ్రీధర్ రెడ్డి హోమ్ ఓటింగ్‌పై దివ్యాంగులకు, 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు అవగాహన కలిగించారు. ఆయన మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులకు ఓటు వేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇంటి వద్దకే అవకాశం కల్పించిందన్నారు. ఫారం 12, (డి) అందించి వివరాలను నమోదు చేసుకున్నామన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు, హోమ్ ఓటింగ్‌పై ఆసక్తి లేకపోతే మే 13వ తేదీన పోలింగ్ కేంద్రాలలో ఓటు హక్కును వినియోగించవచ్చన్నారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి ఉదయగిరి ప్రభాకర్ సచివాలయం ఉద్యోగస్తులు శివారెడ్డి, ఉదయగిరి మనోజ్ కుమార్, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రచార వాహనాలు ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఏపీలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రచారం కోసం ఎల్ఇడి ప్రచార వాహనాలను ఎమ్మెల్సీ, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్‌లు రామమూర్తి నగర్ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభిం చారు. ఈ ప్రచార వాహనాలు నెల్లూరు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో వైసిపి ప్రభుత్వం ఈ ఐదేళ్ల కాలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు కార్యక్రమాలను వివరించడం, వచ్చే ఐదేళ్ల కాలంలో ఈ ప్రభుత్వం ఏయే కార్యక్రమాలను అమలు చేస్తుందో అన్న విషయాలతో కూడిన వీడియోలను ఈఎల్ఈడి స్క్రీన్లపై ప్రదర్శిస్తారు..

కోటంరెడ్డి నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శుక్రవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా చిల్డ్రన్స్ పార్క్ వద్ద ఉన్న సాయిబాబా గుడిలో, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో, బారాషాహీద్ దర్గాలో సాల్వేషన్ ఆర్మీ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు, పూజలు నిర్వహించారు. మత పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. విజయోస్తు.. అంటూ దీవెనలు పొంది నామినేషన్ వేశారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు, కదిరి.

H.M.O.P. No. 9/2024

Between:

తలుపుల రూప – పిటీషనరు

And

చిట్టెపాలెం వేణుగోపాలు

S/o. లేట్ C. నరశింహులు, వయస్సు 43 సం॥లు ఫైబర్ డిష్ మెకానిక్ – వ్యాపారం ఇంటి నం॥ 27-7-237 (27-03-1036), కోదండరామాపురం – వార్డు నం॥ 27, నవీన భారతి స్కూలు దగ్గర, నెల్లూరు టౌన్ & సిటీ. – రెస్పాండెంటు

దావాలోని రెస్పాండెంట్‌కు పేపరు ద్వారా నోటీసు

పై దావాలో రెస్పాండెంటు అయిన మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా పై దావా మీ హాజరు నిమిత్తము పై కోర్టులో తేది 06-05-2024న వాయిదా కలదు. కావున మీరు పై తేదీ ఉదయం 10-30 లకు పై కోర్టు ఎదుట మీరు స్వతహాగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు ఏమైన తెలియపరచుకోవలసినదిగా కోరడమైనది లేని యెడల మీ పరోక్షమున పై దావా తీర్మానించబడును అని తెలియ జేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

పిటీషనరు తరపు వకీలు

దూదేకుల షాలిమియా

అడ్వకేటు, కదిరి

శ్రీ సత్యసాయి జిల్లా (ఆం.ప్ర.)

వాయిదా : 06-05-2024

స్థలం : కదిరి

వచ్చే ఐదేళ్లలో మెరుగైన సంక్షేమ పథకాలు

ప్రచారం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి వస్తుందని, రానున్న ఐదేళ్ల కాలంలో మెరుగైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు.. నెల్లూరు సిటీ నియోజకవర్గం 16వ డివిజన్ చిల్డ్రన్స్ పార్కు వద్ద ఎన్నికల బహిరంగ సభ, ఇంటింటి ప్రచారాలను ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, సీటి అసెంబ్లీ అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్, ఎమ్మెల్సీ చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ సాయిరెడ్డి మాట్లాడుతూ..నా సొంత గడ్డ నెల్లూరులో పోటీ చేసే అవకాశం కల్పించిన మా పార్టీ అధ్యక్షుడు సిఎం జగన్‌కు ధన్యవాదాలు తెలి పారు..నాడు- నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడులను ప్రయివేటు బడులకు దీటుగా అభివృద్ధి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.. పేద విద్యార్థుల దగ్గర బలవంతంగా ఫీజులు వసూలు చేసిన జలగలు టిడిపి అభ్యర్థులని మండి పడ్డారు. విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని జగన్ ప్రభుత్వ బడులను అభివద్ధి చేశారు.. విద్యను వ్యాపారంగా మార్చిన నారా యణను ఓడించాలని పిలుపు నిచ్చారు..టీడీపీ నెల్లూరు సిటీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఎన్నికల ప్రచారంలో కనిపిస్తున్న ఆర్భాటం నిజంగా పొంగే అని నెల్లూరు జనం గ్రహిస్తున్నారని చెప్పారు. .జన సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న జగన్‌పార్టీ తరఫున లోక్ సభకు, శాసనసభకు పోటీచేస్తున్న నాది ఖలీల్ భాయ్ గెలుపు ఖాయమని నామినేషన్లకు ముందే నెల్లూరు జనం తమ విశేష ఆదరణతో చెప్పేశారన్నారు. 16 వ వార్డు ప్రజల కోసం రూ. 29.24 కోట్ల వ్యయంతో నగదు బదిలీ, నాన్ డీబీటీ పథకాల అమలయ్యాయన్నారు.. వార్డులో రూ. 15 కోట్లతో పార్కు, రోడ్డు ప్రారంభం సహా అన్ని రోడ్ల నిర్మాణాలు చెప్పట్టామని తెలిపారు.. ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం పార్కు, జగదీష్ పార్కుల అభివృద్ధి రాబోయే 5 సంవత్సరాల్లో కృషి చెస్తామన్నారు. ట్రాఫిక్ రద్దీ నివారణకు ముత్తుకూరు ఫ్లైఓవర్ నుంచి చిల్డ్రన్ పార్కు వైపునకు రోడ్డు విస్తరణ చెపడతామన్నారు.. హైవేను కలిపే దారిలో రోడ్డు విస్తరణ ద్వారా రాకపోకల సమస్యలను పరిష్కరించవచ్చని అభి ప్రాయ పడ్డారు. ఆర్యవైశ్యులకు అండగా ఈ ప్రభుత్వం నిలబడుతుందని చెప్పారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాపారస్తులపై ప్రభుత్వ శాఖల దాడులు కూడా జరగలేదన్నారు..నెల్లూరు ను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా చేసేందుకు గాను శక్తిని వంచను లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. భూగర్భ విద్యుత్ లైన్‌లో ఏర్పాటుకు కృషి చేస్తాను దీని మూలంగా చెట్లు నరికివేత లేకుండా పచ్చదనం ఏర్పడుతుంద న్నారు..ఈ డివిజన్ కార్పొరేటర్ శ్రీకాంత్ బాగా పని చేస్తున్నారని తెలిపారు..ప్రచారంలో వైసిపి నాయకులు ఆనం జయకుమార్ రెడ్డి, ముక్కాల ద్వారక నాథ్, డివిజన్ కార్పొరెటర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు..

వైసీపీ ప్రభుత్వంలో దగాపడ్డ నిరుద్యోగులు..

ప్రచారం చేస్తున్న శరణి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

టిడిపి ప్రభుత్వంలో 2014-19 మధ్యకాలంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని, వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు రక్షణ కరువైందని, నిరుద్యోగులు డిగ్రీ పట్టాలు పట్టుకుని ఉద్యోగాల కోసం రోడ్ల వెంబడి తిరుగుతున్నారని, టిడిపి అధికారంలోకి రాగానే నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తుందని మాజీ మంత్రి నారాయణ కుమార్తె శరణి పేర్కొన్నారు. స్థానిక నవాబుపేటలోని గాండ్ల వీధి, నజీర్ తోట, తదితర ప్రాంతాల్లో ఆమె శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నెల్లూరు సిటీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, తన తండ్రి నారాయణ ను, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, నారాయణలు విజయం వెనుక నాయకుల న్నారు. నిరుపేద మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తున్నా రన్నారు. మహి ళలకు ఉచిత బస్సు ప్రయా ణంతో పాటు ప్రతినెలా రూ. 1500 లు ఆర్థిక చేయూత అందిస్తారన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి వారి చదువుల కోసం ఏడాదికి రూ. 15వేల రూపాయలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందించ నుందన్నారు. నిరుద్యోగులకు కలలకు రెక్కలు పథకం కింద ఉచిత బ్యాంకు రుణాలు అందించి ఆ రుణాలను ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. 2019 తర్వాత ప్రజలు ఎలాంటి అభివృద్ధిని చూడలేదన్నారు. జగన్ ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో ఒక్క అభివద్ధి పని పూర్తి చెయ్యకుండా వదిలేశారన్నారు. అర్హులైన అనేకమందికి పింఛన్లు అందడం లేదన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-కోవూరు

పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిగా గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలోని పడుగుపాడు చంద్రమౌళి నగర్ గిరిజన కాలనీలో గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సతీమణి నల్లపురెడ్డి గీతారెడ్డి కోడలు పూజా రెడ్డిలు మాట్లాడుతూ.. 14 ఏళ్లుగా సిఎంగా పనిచేసిన చంద్రబాబు ఏనాడూ ప్రజల సమస్యల గురించి పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో ప్రజల్లోకి వచ్చి అది ఇస్తా.. ఇది చేస్తా.. అని తప్పుడు హామీలు ఇస్తున్నారని దుయ్యబట్టారు. అధికారం లో ఉండగా ప్రజలను పట్టించుకోని చంద్రబాబుకు ఇప్పుడు ఓటు అడిగే హక్కు లేదన్నారు.

ప్రచారం చేస్తున్న దృశ్యం

అక్రమ అరెస్టులపై ఖండన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిఎం జగన్మోహన్‌రెడ్డిపై దాడి చేశారని అమాయకులైన వడ్డెర బిడ్డలను అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని జిల్లా వడ్డెర వత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుల చేశారు. నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి పై రాళ్లు విసిరి గాయపరచడం బాధాకరమే అయితే ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తు సంస్థలు నిజమైన నేరస్తులను పట్టుకోవడంలో విఫలమయ్యారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పై జరిగిన ఘటనను వివిధ రాజకీయ సామాజిక కోణాలలో చూడాల్సిన బాధ్యతను విస్మరించి దర్యాప్తు సంస్థలు ఈ ఘటనను ఆగ మేఘాలపై తూతూ మంత్రంగా విచారణ చేసిందన్నారు. ఘటన జరిగిన తరువాత రోజే అజిత్ సింగినగర్ వడ్డెర కాలనీలో నివాసముంటున్న వడ్డెర వత్తి చేసుకుని జీవిస్తున్న వడ్డెరల కుటుంబాలకు చెందిన, ఏమి తెలియని అమాయకులైన వడ్డెర బిడ్డలను అరుగురిని అక్రమంగా అరెస్టు చేసి పోలీసులు నిర్బంధించి వారిని భయపెట్టి భయాందోళనకు గురి చేసి హింసించడం చాలా దుర్మార్గమన్నారు. ఆ ప్రాంతంలో వడ్డెరలందరూ కంటతడి పెట్టి మా బిడ్డలను ఎందుకు తీసుకుని పోతున్నారని పోలీసులను ప్రశ్నిస్తే వారు ఎలాంటి సమాధానం చెప్పకుండా అమాయకులను తీసుకెళ్లారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి అమాయకులైన వడ్డెర బిడ్డలను విడిపించి.ఆ ఘటనకు సంబంధం ఉన్న నిజమైన నేరస్తులను అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని దర్యాప్తు సంస్థలను వడ్డెర వత్తిదారుల సంఘం డిమాండ్ చేస్తుంద న్నారు. వడ్డెరలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్న ప్రభుత్వాలు పట్టించుకోడంలేదన్నారు. వారికి రక్షణ చట్టాలు తీసుకురావడం లోను ఉపాధి ఉద్యోగ సౌకర్యాలు కల్పించడం లోనూ విఫలమయ్యాయని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉండాలని కోరారు.

కోటీశ్వరుల మధ్య సామాన్యుడి పోరాటం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరంలోని 51వ డివిజన్ సుబేదార్‌పేట, తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి. ఖలీల్‌అహ్మద్ ఇంటింటికి వెళ్లి వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ, కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రాభివద్ధే లక్ష్యంగా ముందుకెళ్లిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిని ప్రజలందరూ ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరుతున్నానని తెలిపారు. వైసిపిని బలపరిచి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరినీ అభ్యర్తిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కాయల సాహిత్య, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సిఎం

జనసేన జిల్లా అధ్యక్షుడు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జనసేన నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, నెల్లూరు మండల అధ్యక్షుడు కాటంరెడ్డి జగదీష్ రెడ్డి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ యాదవ్, తెలుగుదేశం పార్టీ ఉదయగిరి మండల మాజీ ఎంపీపీ చేజెర్ల సుబ్బారెడ్డి సిఎం జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో శుక్రవారం చేరారు. కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు ఎంపి అభ్యర్థి వి.విజయసాయిరెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకరరెడ్డిలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
శనివారం 20 ఏప్రిల్ 2024

వలంటీర్లకు తగిన ప్రాధాన్యత

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

జూన్ 4 తరువాత భవిష్యత్తులో వైసిపి కనుమరుగు కావడం ఖాయమని వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు నగరం గోమతి నగర్‌లోని నారాయణ క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి డాక్టర్ నారాయణ సమక్షంలో శుక్రవారం వంద మంది వాలంటీర్లు టీడీపీలో చేరారు. వారందరికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి అభినందించారు. పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని...ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని వారికి కొండం భరోసా ఇచ్చారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నెల్లూరు సిటీలోని సుమారు వంద మంది వాలంటీర్లు ఆ పదవికి రాజీనామా చేసి...తెలుగుదేశం పార్టీలో చేరారని తెలిపారు. నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన పథకాలన్నీ ప్రజల ఆమోద్యంగా ఉన్నాయని ప్రతి ఒక్కరూ వాటినే చర్చించుకుంటున్నారన్నారు. ప్రతీ పేద మహిళకి నెలకి రూ.1500 ఇస్తానని చంద్రబాబు చెప్పారని దానిని ప్రతీ పేద మహిళ అభినందిస్తుందన్నారు. ప్రతి పేద కుటుంబానికీ మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామని...మహిళలకి బస్సు ప్రయాణం ఉచితమని...నిరుద్యోగు భృతి కింద రూ.3వేలు, ముఖ్యంగా వద్ధాప్య పింఛను రూ. 3వేల నుంచి 4వేలకు పెంచుతున్నట్లు చంద్రబాబు ప్రకటించారన్నారు. వైసీపీ ప్రభుత్వం 2వేలుని 3వేలు చేసిందని...కానీ ఏడాదికి రూ. 250 చొప్పున పెంచి లబ్ధిదారుల్ని మోసం చేసిందన్నారు. అదే విధంగా వికలాంగుల పెన్షన్‌ని రూ.6వేలుకు పెంచుతున్నారన్నారు. ఇలా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకువస్తోన్న సంక్షేమ పథకాల్ని చూసిన వాలంటీర్లు...తమ పార్టీలోకి రావడం జరిగిందని... వారందరిని సాదరంగా ఆహ్వానించా మన్నారు. వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని చంద్రబాబు చెప్పారని...వారికి రూ. 10వేల గౌరవ వేతనం ఇస్తామన్నారు. అదే విధంగా వాళ్ల చదువును బట్టి స్కిల్ డెవలప్ మెంట్‌ని డెవలప్ చేస్తామన్నారు. వీరిలో ఎంటెక్, బీటెక్, ఎంసీఏ, ఎంబీఏ, గ్రాడ్యుయేట్, ఇంటర్, పదో తరగతి చదువులు చదివి ఉన్నారన్నారు. వీరందరికి స్కిల్ డెవలప్ మెంట్ చేస్తే ఐటి ఉద్యోగాలు తెచ్చుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఏ ఇంటికెళ్లినా ప్రజలందరూ తెలుగుదేశంకే మా ఓటు వేస్తామని చెబుతుండంతోనే. .మేమంతా టీడీపీలో చేరుతున్నామని వాలంటీర్లు అంటున్నారన్నారు. ఓటర్ల నాడి వలంటీర్లకు బాగా తెలుసని...అందుకే వారందరూ తమ పార్టీలో చేరారన్నారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ...నెల్లూరు సిటీలోని సుమారు వంద మంది వాలంటీర్లు రాజీనామా చేసి...మాజీ మంత్రి పొంగూరు నారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. చాలా సంతోషంగా ఉందని...మంచి శుభపరిణామన్నారు. 2014 నుంచి 2019 వరకు జరిగిన అభివృద్ధిని, 2019 నుంచి 2024 వరకు జరిగిన అభివద్ధిని ప్రజలందరూ బేరీజు వేసుకున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నారాయణలను భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు.

సార్వత్రిక సంగ్రామం

నిహారికరెడ్డి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నిహారికరెడ్డి

పట్టణంలోని షాదీ మంజిల్ యూనియన్ రోడ్డులో శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోడలు మేకపాటి నిహారిక రెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చేది వైసిపి ప్రభుత్వం అవ్వ తాతలు భయపడాల్సిన అవసరం లేదని గతం లాగే ఇంటి వద్దకే పెన్షన్ అందుతుందని ఆమె భరోసా కల్పించారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలన్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రావాలని ఉదయగిరి అభివృద్ధి మరింతగా చెందాలంటే మామ ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి కావాలన్నారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ఇంటింటి ప్రచారం చేపడుతూ నియోజకవర్గంలో గత 40యేళ్ల నుంచి మేకపాటి కుటుంబాన్ని పట్టణ ప్రజలు ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తన మామయ్య మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం విశేషం. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, ఎంపిటిసిలు షేక్ పెద్ద మస్తానీ, యస్థాన్, గొల్లపల్లి తిరుపతయ్య, ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అకుల్ రెడ్డి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ గడియాల్సి ఎస్థాన్, ఉప్పుటూరి శీను, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు అశోక్ కుమార్, సాగ్రామాట్ ఎపి ఎంఆర్‌పిఎస్ నాయకులు ప్రసాద్, ఎం ఎ రియాజ్, పెంచలయ్య, వైసిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సలీం, ఉప్పుటూరి హరి, ఉప్పుటూరి రవణ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-సంగం

ప్రచారం నిర్వహిస్తున్న రంగమయూర్‌రెడ్డి

మండలంలోని జెండా దిబ్బ గ్రామంలో టిడిపి నాయకులు ఆనం రంగమయూర్ రెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. టిడిపి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఎప్పుడు వస్తుందా అంటూ ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జెండాదిబ్బ గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. రాబోయేది టిడిపి ప్రభుత్వమే ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బాణా శ్రీనివాసులు రెడ్డి, షేక్.బాబు, వేణుబాల, నారాయణ నాయుడు, పట్టాభిరామిరెడ్డి, నరేష్, పవన్ కుమార్, జనసేన నాయకులు భానుకిరణ్, ఆనంద్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లు

టిడిపి అభ్యర్థి క్రిష్ణారెడ్డి నామినేషన్

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న బీద రవిచంద్ర

కావలి నియోజకవర్గం నుంచి టిడిపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థిగా కావ్య క్రిష్ణారెడ్డి శుక్రవారం మధ్యాహ్నం కావలి పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. తన నివాసం నుంచి టిడిపి బిజెపి జనసేన పార్టీల నాయకులతో బయల్దేరి ఆర్‌డిఒ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆర్‌డిఒ శీనా నాయక్‌కు మధ్యాహ్నం కావ్య క్రిష్ణారెడ్డి, ఆయన కుమార్తె సంహిత నామినేషన్‌లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ దాఖలు చేసిన తర్వాత ఆర్‌డిఒ కార్యాలయం ముందర విలేకరుల సమావేశంలో కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ నామినేషన్ దాఖలు చేశామని, ఎంఎల్ఎగా అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆదరించాలని కోరారు. అదేవిధంగా నెల్లూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కావలి నియోజకవర్గ అభివృద్ధి టిడిపికే సాధ్యమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. శుక్రవారం కావ్య క్రిష్ణారెడ్డి నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ఆయన మాట్లాడారు. కావలి నియోజకవర్గ ప్రజలు 2014, 2019 వైసిపిని గెలిపించారని, వైసిపి గెలిచిన రెండుసార్లు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం ఊసే లేదని, అవినీతి, అరాచకాలకు కావలిని కేంద్రంగా మార్చారన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో విలేఖర్లకు సైతం రక్షణ లేకపోయిందన్నారు. మాట్లాడే స్వేచ్ఛ, ప్రభుత్వాన్ని నిలదీసే హక్కు రెండూ కావలి నియోజకవర్గంలో లేకుండా పోయాయన్నారు. కావలిని వైసిపి పాలన నుండి విముక్తి కలిగించాలని కోరుతున్నామన్నారు. టిడిపికి ఒక్క అవకాశం ఇవ్వాలని, కావలి ఎంఎల్ఎగా కావ్య క్రిష్ణారెడ్డి ఆశీర్వదించాలని అభ్యర్థిస్తున్నానన్నారు. కావ్య క్రిష్ణారెడ్డి కావలి శాసనసభ్యుడిగా, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నామన్నారు. క్రిష్ణారెడ్డివెంట టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్ రెడ్డి, బిజెపి నాయకులు కందుకూరి వెంకట సత్యనారాయణ, జి.భరత్ కుమార్ యాదవ్, జనసేన ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మండలం దేపూరు గ్రామంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఎంపి విజయసాయి రెడ్డికి మద్దతుగా రూరల్ వైసిపి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పేదవాళ్లకు పింఛన్ కావాలన్నా, రేషన్ కార్డును అడగాలన్నా గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదని అయినా వారికి న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉండేది కాదు కానీ, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన దగ్గర్నుంచీ సంక్షేమ పథకాలు అర్హుల ఇంటి గుమ్మంలోకే వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వంలో గ్రాఫిక్స్‌లోనే కనిపించిన అభివృద్ధి, ఇప్పుడు జగనన్న పాలనలో అభివృద్ధి అనేది గ్రామస్థాయిలోనే ఎంతో అద్భుతంగా కళ్ళకు కనపడుతూ ఉందని తెలియజేశారు. అంతేకాకుండా ఆత్మకూరు అభివృద్ధికి పాటుపడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డిని గెలిపించాల్సిందిగా కోరారు. మండల రూరల్ కన్వీనర్ జితేంద్ర నాగ్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర నాయుడు, సర్పంచులు సతీష్ నాయుడు, ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీను వాసులు రెడ్డి, రఘురామి రెడ్డి, కొండారెడ్డి, దయాకర్ రెడ్డి, రమేష్‌నాయుడు, హజరత్ నాయుడు, జనార్దన్ రెడ్డి, తదితరులున్నారు.

'కావలి'ని అభివృద్ధి చేసి చూపుతా..

ప్రజాశక్తి-బిట్రగుంట

ఎంఎల్ఎగా తనకు ఒక్క అవకాశం కల్పిస్తే కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతానని, ప్రశాంత వాతావరణం నెలకొల్పుతానని కావలి టిడిపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. జక్కపల్లి గూడూరు గ్రామంలో వైసిపి పార్టీ నుండి పేరం రఘురాం రెడ్డి ,పొట్లూరి శ్రీనివాసులు ఆ పార్టీని వీడి టిడిపి కండువా వేసుకున్నారు. శుక్రవారం బోగోలు మండలం జక్కేపల్లి గూడూరు, ఎ బి కండ్రిక, నాగులవరం గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలు అందజేస్తూ ఎంఎల్ఎ అభ్యర్థిగా తనను, ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. స్థానిక ఎంఎల్ఎ అరాచకాలు అంతమొందించడానికి టిడిపికి ఓటు వేయాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరిగినా.. అది టిడిపి హయాంలోనే జరిగిందన్నారు. ఎంఎల్ఎ ప్రతాప్‌రెడ్డికి సంపాదనపై మోజు తప్ప.. నియోజకవర్గంపై ప్రేమ లేదని విమర్శించారు. నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేరికలతో వైసిపి నష్టపోదు..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న తూమాటి విజయభాస్కర్‌రెడ్డి

వైసిపి వీడినవారు గతంలో (2019లో) అక్కడున్న వారే. వారు వెళ్లిన దానివల్ల పార్టీకి ఏమీ నష్టం లేదని చేజర్ల మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, మండల వైసిపి అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు. నిన్న (గురువారం) వైసిపిని వదిలి టిడిపిలో చేరికలపై విజయ భాస్కర్ రెడ్డి శుక్రవారం స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నుండి టిడిపిలో చేరిన వారందరూ 2019 ఎన్నికల్లో ఆ పార్టీలో ఉన్న వారేనని తెలిపారు. 2019లో ఆ పార్టీ ఘోర పరాజయం చెందిన తరువాత అధికార పార్టీ ద్వారా వారి సొంత అవసరాలు తీర్చుకునేందుకు వైసిపి పంచన చేరారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలను, ఆత్మకూరు నియోజకవర్గం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లే విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో చేజర్ల మండలంలో వైసిపి సత్తా చూపి మేకపాటి విక్రమ్ రెడ్డికి, వేణుంబాక విజయసాయిరెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా ముందడుగు వేస్తుందన్నారు.

వైసిపికి ఓటు వేసి తప్పు చేశాం..

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ

వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ ఇవ్వండి మీ తలరాతలు మారిపోతాయని చెప్పడంతో మోసపోయి వైసిపికి ఓటు వేశాం. తప్పు జరిగిందని తెలుసుకొని ఆ తప్పును సరిదిద్దుకొని నారాయణకు ఓటు వేసి గెలిపించుకొని తీరుతామని మాజీ మంత్రి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు.నెల్లూరు సిటీ నియోజకవర్గం 5 డివిజన్ వైకుంఠపురం తదితర ప్రాంతాలలో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ, సైకిల్ గుర్తుకు ఓటు వేసి వి,పి,ఆర్, నారాయణలను గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే, నారాయణ నగరంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు, పెన్షన్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు పూర్తి చేసి దోమలు లేని నగరంగా తీర్చిదిద్దుతారన్నారు.

రెండోరోజు ఒక నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ నామినేషన్ 18వ తేదీ నుండి ప్రారంభించారు. మొదటిరోజు ఒక నామినేషన్ దాఖలు అయింది. శుక్రవారం రెండవ రోజు మొదటి రోజు దాఖలు చేసిన నెల్లూరు కృష్ణారెడ్డి, రెండవ రోజు సెకండ్ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. నియోజకవర్గంలోని చేజర్లకు చెందిన తులసి పార్టీ తరపున నెల్లూరు కృష్ణారెడ్డి. రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో ఆర్‌డిఒ మధులతకు రెండవ నామినేషన్ సెట్ అందజేశారు.

రెండోరోజు 3 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-కావలి

కావలి శాసన సభా నియోజక వర్గానికి జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండోరోజైన శుక్రవారం కూడా 3 నామినేషన్లు దాఖలయ్యాయి. టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తన నామినేషన్ దాఖలు చేయగా, ఆయన కుమార్తె సంహిత కూడా నామాపత్రాలు అందజేశారు. రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కరిస్ట్) అభ్యర్థి యెల్లు సాల్మన్ తన నామినేషన్‌ను దాఖలు పరిచారు. 3 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కావలి ఆర్.డి.ఒ. వి.కె.శీనా నాయక్ తెలిపారు.

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రచారం నిర్వహిస్తున్న కాకర్ల సునీల్

పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ సోదరుడు కాకర్ల సునీల్ – సురేఖ దంపతులతో కలిసి మాజీ జెడ్‌పి చైర్మన్ టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.చెంచల బాబు యాదవ్ శుక్రవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో ప్రజలు అన్ని రకాలుగా విరక్తి చెందారని ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు అపూర్వ స్వాగతం పలుకుతున్నారన్నారు. మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని చెప్పిన జగన్ అమలు చేయలేదని నిత్యావసర వస్తువులు కరెంటు ఛార్జీలు బస్ ఛార్జీలు పెంచారని ప్రజలు వాపోతున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఎదురుచూస్తున్నారని టిడిపి పార్లమెంటు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఉదయగిరి నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా కాకర్ల సురేష్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, నాయకులు నరసింహులు, బొత్స నరసింహ, రాజా, సంధాని, ఓబుల్ రెడ్డి, మా భాషా, అంబటి మస్తానయ్య, జనసేన నాయకులు నాగిళ్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆలోచనల మేరకే పాలన..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ప్రజలే బాస్‌లని వారి అభీష్టం మేరకే పాలన సాగుతుందని నెల్లూరులో ఏ చిన్న పని చేయాలన్నా.. స్థానికులను సంప్రదించకుండా ఏ పని చేయనని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజలకి హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా.. 3వ డివిజన్ 3వ మైలు సెంటర్ తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని ఇంటింటికెళ్లి... టీడీపీ సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించారు.

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని ఆమెనిచిరువెల్ల, అనంతసాగరం, పాతదేవరాయపల్లి గ్రామాలలో శుక్రవారం వైసిపి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13వ తేదీ జరగబోయే ఎన్నికల్లో ఆత్మకూరు వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డిలను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి, బట్రెడ్డి నాగేందర్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు సంపూర్ణమ్మ, సర్పంచులు లక్ష్మీదేవి, శోభ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిని గద్దె దించేందుకు సిద్ధం..!

- సింధూర నారాయణ

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

రాష్ట్రంలో గడిచిన ఐదు సంవత్సరాల లో వైసీపీ అరాచక పాలన సాగించిందని దీంతో ప్రజలు అల్లాడిపోయారని ఈ ప్రభుత్వాన్ని సాగనంపి టిడిపికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మాజీ మంత్రి డాక్టర్ నారాయణ కుమార్తె సింధూర నారాయణ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా... ఆమె నెల్లూరు నగరం 45వ డివిజన్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించారు. డివిజన్ లోని ప్రతి ఇంటికీ...2014 నుంచి 2019 వరకు నారాయణ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకి ఆమె వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో.. మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకి ఓటేసి... ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యే మా నాన్న పొంగూరు నారాయణలను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు.

నియంతపాలనను విడనాడాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జగన్‌రెడ్డి నియంత పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడే ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అని టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజారెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని టిడిపి నియోజకవర్గ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని శైలజారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి టిడిపి మేనిఫెస్టో వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు రాగానే రూ.4వేలు పెన్షన్ ఇస్తారని తెలిపారు. ఆత్మకూరు అభివృద్ధి చెందాలంటే ఆనం రామనారాయణ రెడ్డిని మెజార్టీతో గెలిపించుకోవాలని అలాగే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తే ఆత్మకూరుకు అనేక పరిశ్రమలు తెస్తారని వారికి వివరించారు. కార్యక్రమంలో వజ్రమ్మ, కోటేశ్వరమ్మ తదితరులు ఉన్నారు.

గౌరవరంలో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని గౌరవరం గ్రామంలో శుక్రవారం టిడిపి మండల అధ్యక్షురాలు మునగపాటి సునీత ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మే 13 తేదీ జరగబోయే టిడిపి అభ్యర్థులకు ఓటు వేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో నాయకులు శాఖమూరి సుబ్బారావు, రాజయ్య, జిల్లా యువత అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, తెలుగు యువత నాయకులు చల్లా నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తిని చాటాలి..

- ఆనం కైవల్యా రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : రానున్న సార్వత్రిక ఎన్నికలలో మహిళా శక్తిని చాటాల్సిన ఆవశ్యకత ఆసన్నమైందని, ఆనం కైవల్యా రెడ్డి అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఆమె మహిళా శక్తితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కైవల్య రెడ్డి మాట్లాడుతూ వైసిపి పాలనలో మహిళలకు రక్షణకు కరువైందని, నాసిరకమైన మద్యం ప్రాణాలు తీస్తున్నారని, దాంతో అనేక కుటుంబాలు సిద్ధమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజారెడ్డి, కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి, తదితరులున్నారు.

పసుపులేటి గూటికి వైసిపి నేత

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్‌కి రోజురోజుకు భారీగా మద్దతు పెరుగుతోంది. కావలి మండలం చెన్నాయపాలెంకు చెందిన వైసిపి కీలక నేత ప్రళయ కావేరి రమణయ్య శుక్రవారం పసుపులేటి గూటికి చేరారు. పిఎస్ఆర్ కార్యాలయంలో పసుపులేటి సుధాకర్‌ను కలిసిన ఆయన స్వచ్ఛందంగా మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. నియోజకవర్గంలో పసుపులేటి సుధాకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలకు తాను ఆకర్షితుడిని అయ్యానని తెలిపారు. సుధాకర్ తోనే నియోజకవర్గ అభివద్ధి సాధ్యమన్నారు. తనతో పాటు అనేకమంది వైసిపి నుంచి త్వరలో పసుపులేటి సుధాకర్ చెంతకి చేరబోతున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రళయకావేరి రమణయ్యకు పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. తనకోసం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతు పలకడం చాలా సంతోషంగా ఉందన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని వెల్లడించారు.

మృతి చెందిన గొర్రెలు

కారు ఢీకొని గొర్రెలు మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు

నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై అగ్నిమాపక కేంద్రం సమీపంలో గురువారం రాత్రి కారు అదుపు తప్పి గొర్రెల మీదకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 11గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. పల్లవోలు నుండి పచ్చి గడ్డి కోసం పగలు తీవ్ర ఎండలు ఉన్నందున రాత్రి సమయంలో గొర్రెలను వింజమూరుకు తోలుకొని వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గొర్రెలను ఢీకొని ఆగకుండా వెళ్లిన కారును పోలీసులు డీసిపల్లి టోల్‌ప్లాజా వద్ద అదుపులోకి తీసుకున్నారు. అనంతరంపురం జిల్లా కదిరి నుండి ఆరుగురు యువకులు కారులో నెల్లూరుకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గొర్రెల కాపరికి గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. గొర్రెలు మృతి చెందడంతో జీవనోపాధి కోల్పోయామని యజమానులు లబోదిబో మంటున్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

అదుపు తప్పి కారు బోల్తా..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల సమీపంలో కారు అదుపు తప్పి బోల్తా పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. నెల్లూరు నుండి మర్రిపాడు మీదుగా దేకూరుపల్లికి వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయి బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న వారు సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు.

నిందితుడిపై కేసు నమోదు

ప్రజాశక్తి-అల్లూరు

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ శ్రీనివాసుల రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అల్లూరుపేట వ్యక్తి టీ స్టాల్ నడుపుతూ అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అధిక ధరలకు మద్యం అమ్ముతున్నాడన్న సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా సుమారు 10 మద్యం బాటిళ్లు లభించిందన్నారు. ఈ మేరకు శివపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నేడు చామదలలో 'సంకల్పయాత్ర'

ప్రజాశక్తి-జలదంకి

జలదంకి మండలంలోని చామదల గ్రామంలో శనివారం 20వ తేదీ ఉదయం 8 గంటలకు విజయ సంకల్పయాత్ర జరుగుతుందని జలదంకి మండల వైసిపి కన్వీనర్ పాలవల్లి మాల కొండారెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉదయగిరి వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని ఉన్న వైసిపి నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ కన్వీనర్లు, మేకపాటి, కాటంరెడ్డి అభిమానులు, వైసిపి కార్యకర్తలు పాల్గొని విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని కన్వీనర్ పాలవల్లి మాల కొండారెడ్డి తెలిపారు. ఉదయగిరి వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు ఎంపి అభ్యర్థి వేనంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాలవల్లి మాలకొండారెడ్డి కోరారు.

జనసేన నేత రాజీనామా

ప్రజాశక్తి-అనంతసాగరం

అనంత సాగరం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ మస్తాన్ రాజీనామా చేస్తున్నట్లు ఆయన శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల నుంచి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన ఫలితం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 7వ తేదీ అనంతసాగరంలో తెలుగుదేశం ఏర్పాటు చేసిన జరిగిన ప్రజాగళం సభలో స్టేజీ మీదకు జనసేన పార్టీ పెద్దలు తనను ఆహ్వానించలేదని, ఈ విషయాన్ని పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకుని వెళ్లినా స్పందించలేదని ఆయన తీవ్ర మనస్థాపాన్ని గురయ్యారు. జిల్లా వైసిపి ఆహ్వానం మేరకు శనివారం నెల్లూరులో ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు ఆయన వివరించారు.

లేఅవుట్ యజమానిపై చర్యలు తీసుకోండి..

- అలుగు వాగులో ఆలయ నిర్మాణం చట్ట విరుద్ధం
- ఆత్మకూరు చెరువు ఆయకట్టు రైతులు

ప్రజాశక్తి -ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు చెరువు అలుగు వాగు సర్వేనెంబర్ 898, 900లలో 2.70ఎకరాల విస్తీర్ణాన్ని స్పార్క్ సిటీ లే అవుట్‌దారులు ఆక్రమించి ప్లాట్లుగా తయారుచేసి విక్రయించారని, ప్రస్తుతం అధికారుల ఆదేశాలు లెక్క చేయకుండా ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా గుడి కట్టే ప్రయత్నం చేశారని, ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, కౌలు రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, ఎపి రైతుసంఘం అధ్యక్ష కార్యదర్శులు లక్కు కృష్ణప్రసాద్, కృష్ణమోహన్ ఆరోపించారు. శుక్రవారం వారు ఆ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ టౌన్ ప్లానింగ్ అండ్ కంట్రీ బోర్డ్ మంగళగిరి వారు సర్వే జరిపి సదరు ఆక్రమణలను తొలగించమని 2022వ సంవత్సరంలో ఒక నివేదికను ఆత్మకూరు పురపాలక సంఘ అధికారులకు ఆత్మకూరు రెవెన్యూ అధికారులకు అందజేశారని తెలిపారు. ఆత్మకూరు చెరువు అలుగు మిగులు జలాలు చెరువు నిండిన తరువాత ఈ అలుగు కాలువల ద్వారా వాసులు చెరువునిండే విధంగా ఏర్పాటు ఉంది. ఈ గొలుసు కొట్టు నిర్మాణం వల్ల ఆత్మకూరు చెరువు నుండి వాసిలి చెరువుకు ఈ ఆత్మకూరు చెరువు అలుగు వాగు సప్లయి కెనాల్‌గా కూడా ఉందనీ తెలిపారు. అటువంటి కీలకమైన ఈ మిగులు జలాల అలుగు కాలువలు ఆక్రమణకు గురై సుమారు 80 అడుగుల వెడల్పు ఉన్న ఈ కాలువ 15 అడుగులకు చేరి ఇరుకుగా మారి ఉంది. ఈ విషయంపై పలు పర్యాయాలు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేశామని, జిల్లా కలెక్టర్ ఈ విషయమై ఈ కాలువ

మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకులు

పూర్వ స్థితి తీసుకువచ్చేందుకు నిధులు రాగానే పనులు చేస్తామని రాత పూర్వకంగా కూడా తెలియబరచి ఉన్నారన్నారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇరిగేషన్ శాఖ కూడా రాతపూర్వకంగా ఆక్రమణల విషయంలో సర్వే జరిపి టౌన్ ప్లానింగ్ కంట్రీ బోర్డ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జరిపిన సర్వేను నిర్ధారించడం కూడా జరిగిందని తెలిపారు. అలుగు కాలువ స్థితిని గుర్తిస్తూ సర్వే రాళ్లను నాటి ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని కూడా ఏర్పాటు చేసి ఉన్నారని తెలిపారు. అయితే ఒక నెల కిందట స్పార్క్ సిటీ లేఅవుట్ యజమాని ఆర్థికసాయంతో ఈ అలుగు వాగులో ఒక గుడి నిర్మాణానికి ఎవరైతే అలుగు కాలువలో ప్లాట్లను కొనుగోలు చేశారో ఆ వ్యక్తులు పూనుకున్నారన్నారు. ఈ విషయం రైతులుగా ఆత్మకూరు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారికి రాత మూలకమైన ఫిర్యాదు చేశామన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ వారు సదరు ప్రదేశాన్ని సందర్శించి స్తంభాలను ఏర్పాటు చేసి ఆక్రమణదారులపై పోలీసు రిపోర్టును కూడా ఇచ్చారని తెలిపారు. అయితే ఈ విషయాలు ఏమి ఖాతరు చేయకుండానే సదరు లేఅవుట్ యజమాని, వారి అనుచరులు రెండు రోజుల క్రితం శ్రీరామనవమి సందర్భంగా మరల ఆలయ నిర్మాణానికి శిలలను ఏర్పాటు చేశారనీ, ఇటువంటి కీలకమైన మిగులు జలాల అలుగు కాలువలో ఆలయ నిర్మాణం చేపట్టినట్లయితే ఆత్మకూరు పట్టణంలోని 3,4,5, వార్డులు ముంపునకు గురవుతాయన్నారు. సుమారు 1000 ఎకరాల పొలాలకు సాగునీరు అందని పరిస్థితులు ఏర్పడతాయని, పదేపదే ఈ విషయం గురించి ఇరిగేషన్ రెవెన్యూ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు కూడా చేశామన్నారు.

కలెక్టర్ ఈ విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి రాబోయే రోజులలో ఆత్మకూరు చెరువు ఆయకట్టు సాగునీరు అందని పరిస్థితులను రక్షించాలని, ఆత్మకూరు పట్టణం ముంపుకు గురికాకుండా ఆదుకోవాలని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై లోకాయుక్తకు కూడా ఫిర్యాదు చేసి ఉన్నామనీ, ఆత్మకూరు పురపాలక సంఘ పరిధిలో అనుమతులు లేని లేఅవుట్ల యజమానులు పంట కాలువలను వాగు కాలువలను ఆక్రమించి ప్లాట్లుగా మారుస్తున్నారు. ఈ లే అవుట్‌లకు ఎటువంటి అనుమతులు లేవు. ఆత్మకూరు పురపాలక సంఘానికి లేఅవుట్ల యజమానులు 10శాతం స్థలాన్ని రిజర్వుడు స్థలంగా అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టం-1965లో తెలుపబడి ఉందన్నారు. బడి, గుడి, పార్కు ఇలా ప్రజా ప్రయోజనాల కోసం ఈ రిజర్వుడు స్థలాన్ని వినియోగించుకోవాలని చట్టంలో ఉందన్నారు. స్పార్క్ సిటీ లేఅవుట్‌లో ఇటువంటి రిజర్వుడు స్థలము లేనందున ఆలయ నిర్మాణాన్ని ఈ అలుగు వాగులో చేస్తున్నారని తెలిపారు. ఇలా అనేక విధాలుగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న లేఅవుట్ యజమానిపై అతని అనుచరులపై తగు చర్యలు తీసుకొని ఆత్మకూరు రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు కోరారు.

విద్యార్థికి సన్మానం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయం ఎంట్రెన్స్‌లో 6వ తరగతికి ఎంపికైన పల్లవోలు గ్రామానికి చెందిన కొప్పోలు కెల్విన్‌ను స్థానిక వైసిపి నాయకులతో కలసి మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రోత్సాహక నగదు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయం నిర్వహించిన నవోదయ ఎంట్రన్స్‌లో తిక్కవరం, పల్లవోలు గ్రామాల నుండి ఏకంగా ముగ్గురు విద్యార్థులు సీట్లు సాధించడం చరిత్రలో ఒక అరుదైన రికార్డు అని అన్నారు. అందులో తిక్కవరం గ్రామంలో ఒకే ప్రభుత్వ పాఠశాల నుండి మగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం గొప్ప హర్షణీయమన్నారు. విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులను ఆయన కొనియాడారు. సన్మాన కార్యక్రమంలో వైసిపి నాయకులు చంద్ర నారాయణ స్వామి, స్థానిక వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-సీతారామపురం

వృద్ధుడి సమస్యలు వింటున్న టిడిపి నేత

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం రావడం, టిడిపి అభ్యర్థుల గెలుపు పేద ప్రజలకు ఎంతగానో అవసరం ఉందని నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఎస్‌సిసెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ క్రిస్టియన్‌సెల్ అధ్యక్షుడు ఓబులాపురం దేవప్రసన్న పేర్కొన్నారు. శుక్రవారం సీతారామపురంలోని పంద్రంగి ఎస్‌టి కాలనీలో టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌ల విజయం కోసం ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని పేద బడుగు బలహీన వర్గాలకు టిడిపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్‌ల గెలుపు ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధికి మలుపు లాంటిదన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి కలివెల జ్యోతి, సీతారామపురం సర్పంచి కొడకంటి భాగ్యమ్మ, ఎస్‌ఎస్‌ఎల్ జిల్లా కార్యదర్శి నెలటూరు జాషువా, లోకసాని రవి కుమార్, ఇజ్రాయెల్, విజయ్, తదితరులున్నారు.

గ్రామ మహోత్సవం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని వరికుంటపాడులో శ్రీరామనవమి పర్వదిన వేడుకల సందర్భంగా మూడవరోజు శుక్రవారం భక్తిశ్రద్ధలతో సీతారాముల గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక పల్లకిలో కొలువు తీర్చి గ్రామ వీధుల్లో గ్రామోత్సవం చేపట్టారు.

రోడ్డు ప్రమాద బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-కావలి

గుడ్లూరు మండలం తెట్టు కందుకూరు రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బోగోలు మండలం వెంకటేశ్వరపురం గ్రామానికి చెందిన 12మందికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను కావలిలోని కందుకూరి ఆసు పత్రికి తరలించి చికిత్స అందించారు. ఇక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కావలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. వారందరికీ అండగా ఉంటానని హామీనిచ్చారు. ఎవరూ అధైర్య పడవద్దని, క్షేమంగా ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అవ్వాలని సూచించారు. అవసరమైన వారికి మెరుగైన వైద్య సేవలను అందించేలా చూస్తామని తెలిపారు.

జవహర్ నవోదయలో ప్రేరణ ఉత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు

మాట్లాడుతున్న ఉషారాణి

మండలంలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో జిల్లాస్థాయి ప్రేరణ ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల స్థాయిలో వ్యాస రచన, పద్య పఠనం, చిత్ర లేఖనం, కథలు, పాటలు తదితర అంశాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లాలోని అన్ని మండలాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 15 మంది బాలికలు, 15 మంది బాలురను మొదటి రౌండ్‌కు ఎంపిక చేశారు. వీరికి ఇంటర్వ్యూలు నిర్వహించి రాష్ట్ర స్థాయికి ఇద్దరిని ఎంపిక చేస్తారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఉషా రాణి, ప్రేరణ కార్యక్రమ రాష్ట్ర పరిశీలకులు శారదా కుమారి, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుధీర్ బాబు, జవహర్ నవోదయ విద్యాలయ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి జడ్జీలుగా బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరావు, జవహర్ నవోదయ విద్యాలయ సీనియర్ లెక్చరర్ రాజశేఖర్, ఉపాధ్యాయులు శంకర్, రాజేంద్రకుమార్, మంజుల, భాగ్యలక్ష్మి, జవహర్ నవోదయ విద్యాలయ సిబ్బంది, విద్యార్థులు, గైడ్ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
శనివారం 20 ఏప్రిల్ 2024

పంచాయతీలకు నిధుల్లేవ్..

..ఎక్కడి పనులు అక్కడే..
..గ్రామాల్లో పనులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే..
..నిధులు కేటాయించాలని సర్పంచ్ లు వేడుకోలు..

ప్రజాశక్తి-మర్రిపాడు

గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందితే దేశాభివృద్ధి అంటారు. ప్రస్తుతం దీనికి విరుద్ధంగా గ్రామ పంచాయతీలలో పరిస్థితులు నెలకొన్నాయి. మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా కొత్తగా ఎన్నికైన సర్పంచులు తమ సొంత నిధులు వెచ్చించి గ్రామాభివద్ధికి తోడ్పడుతున్నారు. ఏ పంచాయతీలో చూసిన నిధులు కొరత వెంటాడుతుంది. పంచాయతీలో డబ్బులు లేకపోవడమే దీనికి కారణం. గ్రామాల్లో త్రాగునీరు పారిశుద్ధ్యం వీధి దీపాలు రోడ్ల మరమ్మతులు వంటివి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండిపోయాయి. పంచాయితీల అభివద్ధి కోసం ప్రతి ఏడాది కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు బడ్జెట్ లో కేటాయించే నిధులు ఎక్కడికి పోతున్నాయని ప్రశ్నగానే మిగిలిపోయిందనీ ప్రజలు అంటున్నారు. గ్రామాలను అభివృద్ధి చేయాలని ఉత్సాహంతో గ్రామ ప్రథమ పౌరుడిగా ఎన్నికలలో పోటీ చేసి గెలిచి సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత నిధుల లేమితో ఏమీ చేయలేని పరిస్థితులలో సర్పంచ్ లు ఉన్నారు. వార్షిక బడ్జెట్ నిధులు ఆధారంగా తాగునీరు పారిశుద్ధ్యం వీధి దీపాలు రోడ్ల మరమ్మతులు వంటి వాటిని సర్పంచ్ లు బాధ్యతా యుతంగా నిర్వర్తించి పంచాయతీలో పనులు కుంటు పడకుండా చేసేవారు. ఇప్పుడు సర్పంచులకు అలా చేయలేని పరిస్థితి దాపురించింది. 14, 15 వార్షిక బడ్జెట్ లో నిధులు ఉన్నాయని పంచాయతీ అధికారులు నివేదికలు ఇవ్వగా పాడైన రోడ్లు, బోర్లు, వీధి దీపాలు అభివద్ధి పనులు చేశాక బయోమెట్రిక్ పనిచేయడం లేదు. పంచాయతీలో పలు అభివద్ధి పనులు చేశాక నిధుల కోసం పంచాయితీ బ్యాంకు ఖాతా చూసేసరికి ఖాతాలో ఉన్న నగదును ప్రభుత్వం వెనక్కు తీసుకోవడంతో సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనులకు బిల్లులు రాక మరోవైపు తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేకఏమి చేయాలో తోచక సతమతమవుతున్నా మని వాపోతున్నారు. ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశాక సర్పంచ్ లు చేసే పనులు గ్రామ వాలంటీర్లకే పరిమితమయ్యాయని సర్పంచులు ఏ కార్యక్రమాలు చేపట్టాలన్న చేసిన పనులకు %ఎ%బిల్లులు రాకపోవడంతో అభివద్ధి పనులు చేసేందుకు వెనుకాడుతున్నామని పలు గ్రామాల సర్పంచ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు నిధులను సమకూర్చి గ్రామ పంచాయతీల అభివద్ధికి సహకరించాలని వారు కోరుతున్నారు.

మాట్లాడుతున్న రామిరెడ్డి

శ్రీధర్ రెడ్డి బెదిరింపులకు బెదరం

వైసిపి రాష్ట్ర నేత వైవి రామిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తాము అధికారంలో వస్తే అంతుచూస్తా బెదిరింపులకు దిగుతున్నారని, తాము బెదరమని వైసిపి రాష్ట్ర నేత వైవి రామిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆపార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అరాచకాలు, దౌర్జన్యాలకు కేరాఫ్ అడ్రస్ శ్రీధర్‌రెడ్డిని, గతంలో జర్నలిస్టులు, అధికారులు, సాధారణ ప్రజలపై దౌర్జన్యాలకు దిగారని, ఆయన ఆడియో క్లిప్పింగ్ వినిపించారు. ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి నిత్యం ప్రజల్లో ఉండి, అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని, నెల్లూరు రూరల్‌లో కేవలం తొమ్మిదినెలల్లో రూ.150 కోట్లు అభివృద్ధి చేసి చూపించారని తెలిపారు. జూన్ నాలుగు తరువాత టిడిపి పరిస్థితి ఏమిటో చూసుకోవాలన్నారు. కరోనా సమయంలో తమ నాయకులు ఆదాల రూ.45 లక్షలలతో ప్రజా సేవచేశారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ఓటమి ఖచ్చితంగా తప్పదని భావించిన ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి ఏమి మాట్లాడాలో తెలియక... ఏది పడితే అది మాట్లాడడం సంస్కారం అనిపించు కోలేదన్నారు. నిత్యం అభివృద్ధిని ఆకాంక్షించే ఆదాల ప్రభాకర్ రెడ్డిని నిస్వార్ధపరుడు, వివాదారహితులు, అజాతశత్రువు, సేవాతత్పరులు ఎలా అనేక మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారన్నారు. . నీ ఘనచరిత్ర ఏమిటో.?? నీ సంపాదన ఏమిటో జిల్లా ప్రజలు తెలుసు అని విమర్శించారు. సమావేశంలో దక్షిమధ్య రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, రాష్ట్ర వైసీపీ యూత్ అధికార ప్రతినిధి జివి ప్రసాద్, జిల్లా ఎస్‌టి సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, సీనియర్ వైసీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ హయత్ బాబా, క్లస్టర్ -3 అధ్యక్షులు టీవీఎస్ కమల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల రుణం తీర్చుకుంటా..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: ప్రజాసేవే పరమార్ధంగా పనిచేస్తూ.. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తూ అభ్యున్నతకై పాటుపడుతున్నానని ఎన్నికల్లో గెలిపించి ఆశీర్వదిస్తే మీ రుణం తీర్చుకుంటానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 29వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పావళ్ల మాధవి, పావళ్ల ప్రసాద్, శ్రీరాములు రెడ్డి, డాక్టర్ హరీష్, శ్రీనివాసులు రెడ్డి, గంగయ్య, శ్రీనివాసులు, వారి మిత్రబృందం, ఏసిపి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నడవడి ముత్యం గౌడ్, ముస్లిం మైనార్టీ నేతలు నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన సమక్షంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత అందిస్తానన్నారు. సమయం లేదని కష్టపడి పనిచేసి విజయ ఢంకా మోగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి కనపర్తి గంగాధర్, టీడీపీ నాయకులు గుద్దేటి చెంచయ్య, జిలాని, అస్లాం, మౌలాలి, కాలే నాగేశ్వర రావు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

లెర్నింగ్ ఇంప్రూమెంట్ పై శిక్షణ

ప్రజాశక్తి-వెంకటాచలం: మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీలో శుక్రవారం ఉన్నత విద్యా మండలి, బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సంయుక్తంగా విద్యార్థులకు లెర్నింగ్ ఇంప్రూ మెంట్ అభ్యసనాల అంశాలపై శిక్షణ తరగతి నిర్వహించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రామచంద్రా రెడ్డి, డీన్ సిహెచ్ విజయ, వి.స్వాతి, కె.పెంచలయ్య, ఆర్ అప్పారావు, ఎ.జ్యోత్స్న తదితరులున్నారు.

'ఆనం' నోరు అదుపులో పెట్టుకో

డాక్టర్ రాధామాదవి

మాట్లాడుతున్న డాక్టర్ రాధామాధవి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి నేత ఆనం వెంకటరమణారెడ్డి సిఎం జగన్‌ను నోటికొచ్చినట్లు మాట్లాడు తున్నారని నోరు అదుపులో పెట్టుకో వాలని ప్రముఖ గైనాకాలజిస్ట్ డాక్టర్ రాధామాదవి అన్నారు శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ తాను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానని, అటు తరువాత జగన్‌కు అభిమానిస్తున్నా మన్నారు. రాజకీయాల్లో ఏం చేశారో చెప్పుకోకుండా సిఎంపై టిడిపి నేతలు బూతులు మాట్లాడుతు న్నారన్నారు. మరోసారి అలా మాట్లాడితే తాము చూస్తూ ఉండమన్నారు. ఆనం కుటుంబానికి ఎంతో చరిత్ర ఉందని, అలాంటి వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడి పరువు తీసుకోవద్దన్నారు. నెల్లూరు జిల్లాలో టిడిపికి కనీసం అభ్యర్థులు లేరని, వైసిపి నేతలందరినీ తీసుకెళ్లి టికెట్ ఇచ్చారన్నారు. విజయసాయిరెడ్డి నెల్లూరు అభివృద్ధిలో బాగస్వామ్యులు అవుతారన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, జగన్‌మళ్లీ వస్తేమరింత ఎక్కువ చేస్తారని ఆమె చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి ఇస్తున్న పథకాలు కాదని వాటినే చంద్రబాబు ఇస్తామని చెప్పడాన్ని ప్రజలు ఎవరూ నమ్మరన్నారు. సంక్షేమ పథకాలతోపాటు, అభివృద్ధి కార్యక్రమాలు, పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయని చెప్పారు. టిడిపిలో పనిచేసేన డాక్టర్ జెడ్ శివ ప్రసాద్, అబ్దుల్ అజీజ్‌వంటి వారికి ఆపార్టీ మోసం చేసిందన్నారు. జగన్ మోహన్‌రెడ్డి కోసం అందరం కలిసి పనిచేస్తామని, మరో సారి ఆయనపై టిడిపి నేతలు విమర్శలు చేస్తే అదే స్థాయిలో తిప్పికొడతామన్నారు.

ఒంటరిగా పోరాడుతున్నా..!

కన్నీళ్లుపెట్టిన 'బీద'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిది

. ఒకప్పుడు కావలి నియోజకవర్గంలో ఎందరో నేతలను ఎంఎల్ఎగా చేయ డానికి కష్టపడి పనిచేశానని, ఇప్పుడు అదే వ్యక్తులు అందరూ ఒక్కటయ్యారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర కన్నీళ్లు పెట్టుకున్నారు. గురువారం రాత్రి ఇస్కపల్లిలోని తన నివాసంలో కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అక్కడ కార్యకర్తలతో మాట్లా డుతూ ఆయన బావోద్వేగానికి గుర య్యారు. సొంత ఊరికి, కార్యకర్తలకు ఏ కష్టం రాకుండా కాపాడుకున్నానని, ఈ రోజు తాను ఒంటరిగా మిగిలిపో యానన్నారు. మిమ్మల్ని అందరినీ నమ్ముకొని ఒంటరిగా పోరాటం చేస్తున్నానని చెప్పారు. ఒకప్పుడు ఆదాల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం, బీద మస్తాన్‌రావు గెలుపునకు, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి కోసం పనిచేస్తే, ఇప్పుడు ఆ నేతలంతా కలిసి ఒకే పార్టీలో చేరి తనపైకి యుద్ధానికి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇస్కపల్లిని ఎంతో అభివృద్ధి చేశానని, తనను తలదించు కునేలా చేయొద్దని నేతలను ప్రాధేయ పడ్డారు. తాను కష్టాల్లో ఉన్నానని .సాయం చేయాలని, పార్టీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎంఎల్ఎగా కావ్య కృష్ణారెడ్డిని సభకు పంపాలన్నారు. అందరం అండగా ఉంటామని నేతలు, కార్యకర్తలు ఆయనకు భరోసా ఇచ్చారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వైసిపి నాయకులు శుక్రవారం మండలంలోని వరిగొండ పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైసీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో స్థానిక వైసీపీ నాయకులు గూడూరు విష్ణుమోహన్ రెడ్డి, కామిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లిపూడి సునీల్ రెడ్డి, జానా శీనయ్య, ఒబ్బారెడ్డి సురేష్ రెడ్డి, సత్యదీపక్ రెడ్డి జానా జగదీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి పనులు వైసీపీని మళ్లీ గెలిపిస్తుందన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన కనిపిస్తోందనితెలిపారు. కూటమి నేతలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రజలు నమ్మేస్థితిలో లేరని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనపై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నట్లు చెప్పారు. ఇంటింటికీ తీసుకెళ్లేందుకు అధికార పార్టీ ప్రచార కార్యక్రమం చేపడుతోంది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, వాటి అమలును ప్రజల ముందుకు తీసుకెళు తున్నామన్నారు. ఈసందర్భంగా రావూరు వారి కండ్రిగ, గ్రామంలో వైసీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైసిపిది నిరంకుశ పాలన

ప్రజాశక్తి-కోవూరు

వైసీపీ నిరంకుశ పాలనకు ప్రజలు విసిగెత్తి టీడీపీ వైపు మెండుగా ఉన్నారని, ప్రజా ధరణ ఉందని టీడీపీ నేతలు తిరుమూరు అశోక్ రెడ్డి ఎంపీటీసీ యుద్ధలపూడి నాగరాజు అన్నారు. మండలంలోని పోతిరెడ్డి పాలెం గ్రామంలో శుక్రవారం టీడీపీ అభ్యర్థిలు గెలుపునకు ఎన్నికలు ప్రచారం నేపథ్యంలోమాట్లాడారు.తిప్ప గిరిజన కాలనీలో వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి కి మద్దతుగా ఐషిత రెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గ్రామ పెద్ద తిరుమూరు అశోక్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున గడపగడప కు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా వారి కుటుంబ సభ్యులు తిరుమూరు అశోక్ రెడ్డి సారథ్యంలో పోతిరెడ్డి గ్రామంలో గడప గడప ప్రచారం పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం అని, వేమిరెడ్డి దంపతులను ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికల్లో ఆదరించాలని, రాబోవు ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేమిరెడ్డి దంపతులను ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు కార్యక్రమంలో తిరుమురు రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ అంగిరేకుల కృష్ణ ప్రసాద్, మైనార్టీ నాయకులు షేక్ సందాని బాషా, ఎస్.కె జహంగీర్, షేక్ వాహీద్, జివి నాగరాజు,, తొటెంపూడి అంకయ్య, మేకల సురేంద్ర, శివ, గ్రామ రజక సంఘం నాయకులు మున్నూరు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వెళ్తున్న కాంగ్రెస్, వామపక్షాల నాయకులు

ఇండియా బ్లాక్

కాంగ్రెస్ అభ్యర్థి కె.రాజు నామినేషన్

కాంగ్రెస్, వామపక్షాలు ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :ఇండియా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూర్వపు కలెక్టర్ కె. రాజు శుక్రవారం పార్లమెంట్‌కు నామినేషన్ దాఖలు చేశారు. మధ్యాహ్నం 11 గంటలకు విఆర్‌సి సెంటర్‌లో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేశారు. అక్కడ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఎండను సైతం లెక్కచేయకుండా భారీగా కాంగ్రెస్ నేతలు, కార్యక్తరలు తరలొచ్చారు అక్కడ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు నగర సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ వెంటరాగ అక్కడ నుంచి కాంగ్రెస్, సిపిఎం జెండాలు పట్టిన నేతలు, కార్యకర్తలు ముందుకు నడిచారు. 35 సంవత్సరాల క్రితం కలెక్టర్‌గా పనిచేసి ప్రజలకు తెలిసిన వ్యక్తి మళ్లీ ఇక్కడ నుంచి పోటీ చేయడానికి రావడంతో అందరూ ఆసక్తిగా చూశారు. అయనకు అభినందనలు తెలిపారు. అనంతరం కలెక్టరేట్ వెళ్లి మూడు సెట్లు నామినేషన్ దాఖలు చేశారు. డిసిసి అధ్యక్షులు చేపూరు దేవకుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఉడతా వెంకటావ్, ఎ. శ్రీనివాసులురెడ్డి, ఉదయగిరి అభ్యర్థి అనిల్‌కుమార్‌రెడ్డి, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, డాక్టర్ యశోధర పాల్గొన్నారు.

'బుర్రా సతీమణి ప్రచారం

ప్రజాశక్తి ఉలవపాడు

పంచాయతీ పరిధిలో కందుకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, ఆయన సతీమణి బుర్ర లక్ష్మి కుమారుడు బుర్ర వెంకట సాయి శుక్రవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు ప్రతి గడపగడపకు తిరిగి సీఎం జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. పార్టీ నాయకులు, జెసిఎస్ మండల కన్వీనర్లు, ఎంపీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, జిల్లా పార్టీ నాయకులు, గ్రామ సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

రూ.4లక్షలు స్వాధీనం

ప్రజాశక్తి-కావలి

స్థానిక పెండెం సెంటర్‌లో తనిఖీలు చేస్తున్న కావలి ఒకటో పట్టణ పోలీసులు ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో అక్రమంగా తనతో రూ.4 లక్షలు కలిగి ఉన్న దేగా చిన్నయ్య అనేవ్యక్తి నుండి శుక్రవారం నగదును స్వాధీనం చేసుకున్నారు. నారాయణపురం గ్రామానికి చెందిన చిన్నయ్య, తన వద్ద నున్న నగదుకు సరైన ఆధారాలు చూపనందున సదరు నగదును ప్రభుత్వ ఖజానా కార్యాలయంలో జమచేసి, చిన్నయ్యపై కేసు నమోదు చేశారు.

పాఠశాలలలో ఎంఇఒ సందర్శన

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని కామిరెడ్డిపాడు ఉన్నత పాఠశాల, బొమ్మ వరం, అగ్రహారం, కామిరెడ్డిపాడు, వడ్డీపాలెం, గోగులపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

శెట్టి సముద్రంలో 'రచ్చబండ'

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని శెట్టిసముద్రంలో మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి శుక్రవారం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర పేరుతో రాష్ట్రమంతటా పర్యటించారని, ఆయన అప్పట్లో కూడా తాను నెరవేర్చ గలిగే హామీలను ప్రజలకు ఇచ్చారని, ప్రజలకు తెలిపిన ప్రతి హామీని నిలబెట్టుకుని ధైర్యంగా తమ ప్రతినిధులను ఓటు అడిగేందుకు ప్రజల్లోకి పంపుతున్నారన్నారు. ప్రజలను మోసం చేయడానికి ఎన్‌డిఎ కూటమి తరఫున అభ్యర్థులు ప్రజల్లోకి వస్తున్నారని, వారిని, వారి హామీలను ప్రజలు నమ్మ వద్దన్నారు. . ఆయనవెంట మండల జెసిఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి కృష్ణప్రసాద్ రెడ్డి, బుధవారం మాజీ సర్పంచ్ ముట్టుకుంద లక్ష్మీరెడ్డి, మండల నాయకులు ఉన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంపై

సిపిఎం అలుపెరగని పోరాటం

ఇండియా బ్లాక్ సిపిఎం నగర నియోజవకవర్గ అభ్యర్థి మూలం రమేష్ - కొనసాగుతున్న ప్రచారం

ఓటర్లను అభ్యర్థిస్తున్న మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

నగర నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, ప్రశ్నించాల్సిన ప్రతి పక్ష పార్టీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా తరుణంలో ఆ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం అలుపెరగని పోరాటాలు చేసిందని ఇండియా వేదిక సిపిఎం నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో 5వ డివిజన్ పరిధిలోని సత్యనారాయణ పురం, వైకుంఠపురం ప్రాంతంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద గిరి జనుల సమస్యల పరిష్కారానికి సిపిఎం కృషి చేసిందన్నారు. ఈ ప్రాంతంలో డ్రెయినేజీ సమస్య అధికంగా ఉందన్నారు. బొడిగాడి తోట ప్రాంతంలో డంపింగ్ యార్డును మరో ప్రాంతానికి తరలించడంలో సిపిఎం కీలక భూమిక పోషించిందన్నారు. నగరంలో కార్మిక, కర్షక ఉద్యమాలకు తమ పార్టీ శ్రీకారంచుట్టి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిందన్నారు. ఐదో డివిజన్‌లో కాలువగట్ల మీద ఉన్న నిరుపేదల నివాసాలు తొలగించే క్రమంలో సిపిఎం అడ్డుకొని న్యాయ స్థానాన్ని ఆశ్రయించి ఇళ్ల స్థలాలను నిలిపామన్నారు. సిపిఎం ప్రజా సమస్యల పరిష్కారమే తన అజెండాగా పెట్టుకొని పని చేస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది సుమారు 2 కోట్ల ఉద్యోగ నియామకాలు చేపట్టి నిరుద్యోగ సమస్యను రూపుమాపుతామని చెప్పిందన్నారు. తర్వాత ఆ హామీని విస్మరించిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తూ రిజర్వేషన్ ప్రక్రియను తుంగలో తొక్కిందని విమర్శించారు. జిల్లాలోని జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ప్రయివేటీకరణ చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరి ంచిందన్నారు. ఈ చర్యలను సిపిఎం, ట్రేడ్ యూనియన్లు వ్యతిరేకించి ఉద్యమించాయన్నారు. కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ, విసికె వంటి అనేక పార్టీలు కలిసిన ఇండియా వేదిక ద్వారా సిపిఎం నెల్లూరు నగర నియోజకవర్గ అభ్యర్థిగా తాను, పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొప్పోలు రాజు పోటీ చేస్తున్నారన్నారు. తమను ఆదరించాలని కోరారు. ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌భీ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో నరేంద్రమోడి నల్ల దనాన్ని వెలికి తీసి జన్‌ధన్‌యోజనా పథకంలో నిరుపేదలకు పంపిణీ చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ హామీనీ విస్మరించారన్నారు. మైనార్టీల మీద దాడులు జరిగిన సమయంలో వారికి సిపిఎం అండగా నిలబడిందన్నారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు, టి.వి.వి ప్రసాద్, షేక్ మస్తాన్ బి, టి.శివకుమారి, కత్తి పద్మ ,నగర కమిటీ సభ్యులు నరసింహ ,శాఖ సభ్యులు రాంబాబు ఉన్నారు.

కోటమిట్ట ప్రాంతంలో..

కోటమిట్ట ప్రాంతంలోని మన్సూర్‌నగర్, కుద్దూస్‌నగర్ ప్రాంతాలల్లో ఆటో కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగర నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి మూలం రమేష్‌కు మద్దతుగా ప్రచారం చేవారు. సిపిఎం నాయకులు హుమయూన్, ఫయాజ్, ఆటో కార్మిక సంఘం నాయకులు కె.సురేష్, ఎం.సుధాకర్, ఎస్‌కె మంజూర్‌భాయ్, ఇమ్రాన్, ఇస్మాయిల్, జావిద్, లవన్‌కుమార్, జనార్ధన్, చందు, వెంకి ఉన్నారు.

39,40 డివిజన్లలో ప్రచారం

కాంగ్రెస్, సిపిఐ, ఆమ్‌ఆద్మీ, విసికె పార్టీలు బలపరిచి నగర అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్, పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కె.రాజుల విజయం కోరుతూ 39,40 డివిజన్ల పరిధిలో సిపిఎం శాఖ సభ్యులు ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. చిన్న బ్రాహ్మణ వీధి, మల్లికార్జున పురం, తదితర ప్రాంతాల్లో నిర్వహించారు. 6వ జోన్‌లోని 42వ డివిజన్ పరిధిలోని మన్సూర్ నగర్ ప్రాంతంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు రెహానాబేగం, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, సిపిఎం రూరల్ నాయకులు కొండా ప్రసాద్, మాలకొండయ్య, కండే కోటేశ్వరరావు,ప్రజాసంఘాల సభ్యులు, డివైఎఫ్ఐ నాయకులు ఉన్నారు.

39,40 డివిజన్లలో ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి ఆదేశాల మేరకు కోటమిట్ట ప్రాంతంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఆశా వర్కర్లకు అగ్నిప్రమాదాలు చోటు చేసుకున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలును వివరిస్తూ అవగాహన కార్యక్రమం చేపట్టారు. అగ్నిమాపక శాఖ నగర అధికారి మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామంలో వివిధ సెంటర్ల పని చేస్తారు కాబట్టి వారికి అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా చర్యలు తీసుకోవాలని వివరించి శిక్షణ ఇవ్వడంతోపాటు డెమో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మెడికవర్ హాస్పిటల్ సిబ్బందికి

సైతం అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ప్రమాదంలో ఉన్న పేషంట్లని సేవ్ చేయాలో వివరించారు. వైద్యశాలలోని పై అంతస్థుల ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా వాళ్ళని కిందకు తీసుకురావాలో వివరించారు. కేంద్ర అగ్నిమాపక అధికారి ఎస్ వేణుగోపాలరావు సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - లింగసముద్రం :లింగసముద్రం గ్రామంలో శుక్రవారం టిడిపి నాయకులు ఆ పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తరఫున ప్రచారం నిర్వహించారు ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ఆరు గ్యారంటీల గురించి వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి పూరిమిట్ల బాలకోటయ్య,మండల తెలుగు యువత అధ్యక్షులు ఆడపా రంగయ్య టిడిపి నాయకులు చిరు తోటి బాలకోటయ్య,జంపాల శివ, మైల రామకేశవరావు, చేంబేటి మాల్యాద్రి ఉన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఎపి ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక చైర్మన్ సూర్యనారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని ఏనుగు సుందరరామిరెడ్డి కళ్యాణమండపంలో ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్యవేదిక చైర్మన్ కె.ఆర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగ, ఉపాధ్యాయుల కార్మిక పెన్షనర్స్, అన్ని విధానాల కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి మూలాల అన్వేషణ సమస్య పరిష్కారం అనే నినాదంతో గత నెల 24న విజయవాడలో సమావేశం నిర్వహిం చామన్నారు. 30 సంఘాలు కలిసి ఒక కూటమిగా ఏర్పడ్డాయన్నారు. ఈ ఐక్యవేదిక నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కూటమికి అధ్యక్షులుగా కె.ఆర్ సూర్యనారాయణ, కో చైర్మన్ కె హరికష్ణ, వైస్ చైర్మన్ సిహెచ్ పాపారావు, కేదరీశ్వర రావు, ఎం రమేష్ కుమార్, రవీంద్రబాబు, సెక్రటరీ జనరల్ పఠాన్ బాజీ, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఆస్కార్ రావు, నరసింహారావు, జాయింట్ సెక్రటరీలుగా అబ్దుల్ రజాక్, రంగనాథ్ బాబు, ఎం.వి ప్రభాకర్ రావు, పరమేశ్వర్, ట్రెజర్ జిఎం రమేష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. అనంతరం 12 డిమాండ్లపై తీర్మానాలు ప్రవేశపెట్టారు. సిపిఎస్ , జిపిఎస్ విధానాలు రద్దు చేసి ఓపిఎస్ విధానం పునరుద్ధరించాలన్నారు. డిఏలు సకాలంలో చెల్లించాలని తీర్మానాలు ఉన్నాయి. సెక్రెటరీ జనరల్ బాజీ పఠాన్, కో చైర్మన్ కే హరికష్ణ,జిల్లా ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న సూర్యనారాయణ

నేడు చంద్రబాబు రాక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నేడు జిల్లాకు రానున్నారు. మధ్యాహ్నం 11 గంటలకు గూడూరు పట్టణంలో మహిళలతో సమావేశం అనంతరం 3 గంటలకు పొదలకూరుకు చేరుకుంటారు. గేట్ సెంటర్‌లో ఆయన రోడ్ షోలో పాల్గొం టారు. సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహిస్తారు. బాబు సభను విజయవంతం చేయాలని అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోరారు.



ఆపార్టీ నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గం నుంచి జన సమీకరణ చేస్తున్నారు.